Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
17-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 7

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## చంద్రబాబునాయుడి ఇంట విషాదం

- మాజీఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి
- ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న బాబు
- నివాళి అర్పించిన లోకేశ్, తదితరులు
- సంతాపం తెలిపిన స్పీకర, డిప్యూటి సిఎం, మంత్రులు

అమరావతి,(క్రైమ్ మిర్రర్): ఏపీ సీఎం చంద్రబాబునాయుడి ఇంట విషాదం నెలకొంది.



2లో



## ప్రముఖ నటి కస్తూరి అరెస్ట్..

### గచ్చిబౌలి నుంచి నేరుగా..

టాలీవుడ్ ప్రముఖ నటి కస్తూరిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఆమెను అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీసుల సాయంతో కస్తూరిని పట్టుకున్నారు.

- మిగతా 2వ పేజీలో



### ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే
## పరిమితమైంది

### పదకొండు నెలల్లో మెరుగైన పాలన

- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

మిగతా 2లో

### శిండే.. అజిత్ పవార్‌లు
## గుజరాత్ గులాంలుగా మారారు

### ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు

- తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం



శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.

చంద్రాపూర్,(క్రైమ్ మిర్రర్): శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.

- మిగతా 2వ పేజీలో

### విద్యార్థులు చనిపోతున్నా
## పట్టించుకోరా?

- రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?
- ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం
- ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ..

మిగతా 2లో



## నేటి నుంచి గ్రూప్-3 పరీక్షలు

### తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా
## వదిలేస్తారా?



### వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణం

- వారి పార్టీ నాయకులే అసభ్యకర పోస్టులు పెడుతున్నారు
- సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు.

- మిగతా 2వ పేజీలో



### బాజాపా ప్రభుత్వంలో
## అభివృద్ధికి ప్రాధాన్యత

### ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది

- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు.

మిగతా 2లో

### ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు,
## నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు



### కాల్పుల్లో మరణించిన నక్సలైట్లు..? ఇంకా ధృవీకరించని పోలీసు వర్గాలు

ఛత్తీస్‌గఢ్ కంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని మాద్ ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు ధృవీకరించారు.

ఛత్తీస్‌గఢ్, (క్రైమ్ మిర్రర్): ఛత్తీస్‌గఢ్ కంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని మాద్ ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి.




# బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత



(మొదటి పేజీ తరువాయి)

సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు.అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు

ఈ ఎన్‌కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు ధృవీకరించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది నక్సలైట్లు మరణించినట్లు తెలుస్తుంది. కానీ ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఎదురు కాల్పుల్లో పలువురు నక్సలైట్‌లు మరణించారని, ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద నక్సల్స్ ఆపరేషన్ అక్టోబర్ 4న అబుజ్మడ్ అడవుల్లో జరిగింది. నక్సలైట్లపై నిర్వహించిన ఆ యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లు మరణించారు. ఎన్‌కౌంటర్ జరిగిన పది రోజుల తర్వాత అక్టోబర్ 14న మావోయిస్టులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ 31 మంది కాదని, మొత్తం 35 మంది అని పేర్కొన్నారు. అక్టోబర్ 18న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఆ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 38 మంది నక్సలైట్లు మరణించారని తెలిపారు.

## పముఖ నటి కస్తూరి అరెస్ట్..

ఇటీవల హిందూ మక్కల్ కట్చి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న ఆమె.. తెలుగు వారి మీద అభ్యంతకర వ్యాఖ్యలు చేశారు. అయితే తన కామెంట్స్‌పై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో భయపడిన కస్తూరి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దీంతో ఆమె కోసం పోలీసులు వెతకసాగారు. ఎట్టకేలకు ఇవాళ ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కస్తూరిని గచ్చిబౌలి నుంచి చెన్నైకి తరలిస్తున్నట్లు తెలుస్తోంది.తెలుగు వారిని ఉద్దేశించి కస్తూరి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. తెలుగు సంఘాలు, ప్రముఖులు ఈ విషయంపై సీరియస్ అయ్యారు. పలు పోలీసు స్టేషన్లలో కస్తూరి మీద కంప్లయింట్స్ చేశారు. చెన్నై సిటీ ఎగ్మోర్‌లోని ఓ తెలుగు సంస్థ ఫిర్యాదుతో అక్కడి పోలీసులు ఆమెపై నాలుగు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా కస్తూరికి సమన్లు ఇవ్వడానికి రీసెంట్‌గా పోయెస్ గార్డెన్‌లోని ఆమె ఇంటికి వెళ్లారు. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో ఆమె మొబైల్ నంబర్‌కు కాల్ చేశారు. కానీ స్విచాఫ్ అని రావడంతో పరారీలో ఉన్నట్లు గుర్తించారు.

**వివాదం మొదలైందిలా..**

ఈ కాంట్రవర్సీలో తెలుగు వారిపై కస్తూరి చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. తమిళనాడు పాలిటిక్స్‌లో చక్రం తిప్పుతున్న కొందరు అంటూ వాళ్లను ఉద్దేశించి మాట్లాడిన నటి.. ఎప్పుడో దశాబ్దాల కింద రాణుల దగ్గర సేవలు చేసేందుకు వచ్చి ఇక్కడ స్థిరపడి తమిళులుగా చలామణి అవుతున్నారని అన్నారు. అంతఃపురంలో ఊడిగం చేసేందుకు వచ్చిన వారు ఇక్కడే ఉండిపోయారు అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన వ్యాఖ్యలు అటు చెన్నైతో పాటు ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ సంచలనంగా మారాయి. తెలుగు సంఘాలతో పాటు పలువురు ప్రముఖులు, ప్రజల నుంచి కూడా తీవ్రస్థాయిలో నిరసన పెల్లుబికింది. స్టాలిన్ సర్కారు మీద ప్రెజర్ పెరగడంతో సీరియస్‌గా తీసుకొని కేసులు నమోదు చేశారు పోలీసులు.

## నేటి నుంచి గ్రూప్-3 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-3 పరీక్షలు ఆదివారం ప్రారంభంకానున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 1,401 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 115 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 65,361మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.రంగారెడ్డిలో 103 పరీక్ష కేంద్రాల్లో 56,394 మంది, హైదరాబాద్‌లో 102 కేంద్రాల్లో 45,918 మంది పరీక్ష రాయనున్నారు. ములుగు జిల్లాలో అత్యల్పంగా 9 కేంద్రాలుండగా.. 2,173 అభ్యర్థులు హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,36,395 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షలకు హాజరుకానున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు కమిషన్ తెలిపింది. ఆది, సోమవారాల్లో గ్రూప్-3 పరీక్షలు జరగనున్నాయి.

## శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

(మొదటి పేజీ తరువాయి)



ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే%ా% అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ా% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

(మొదటి పేజీ తరువాయి)

ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు.అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

## తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా వదిలేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడి తల్లి, చెల్లిపైన వారి పార్టీ నాయకులే అసభ్యకర పోస్టులు పెడుతున్నారన్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ప్రజల కోసం పనిచేసి అక్రమ కేసులకు గురికావడం తనను బాధించిందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు వేధించారు.. చేయని తప్పునకు శిక్ష అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎక్కడా నిరాశకు గురికాలేదు, ధైర్యం కోల్పోలేదన్నారు. 53 రోజుల జైలు జీవితం.. మరింత పట్టుదల పెరిగేలా చేసిందని, ఆ పట్టుదలను ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని చంద్రబాబు చెప్పారు. "సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయి. వ్యక్తిత్వ హననం జరుగుతోంది. మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. మమ్మల్ని మాత్రమే కాదు.. సొంత తల్లి, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తున్న వాళ్లని ఏం చేయాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదు అంటే ఎలా? సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగాలి. సామాజిక మాధ్యమాల్లో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రభాగాన నంబర్ వన్‌గా ఉండాలనేది లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్టు ఇచ్చాను. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వృద్ధి చెందింది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నాం. దీని ద్వారా ప్రజలకు చేరువగా, సులువుగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది మా లక్ష్యం. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి. ఏఐ, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చని అన్నారు,. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించింది. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుంది. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోంది. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది.

## చంద్రబాబునాయుడి ఇంట విషాదం

బాబు సోదరుడు, మాజీ చంద్రగిరి ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1994లో తెదేపా నుంచి రామ్మూర్తి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రామ్మూర్తి నాయుడికి భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, గిరీశ్ ఉన్నారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ తన కార్యక్రమాలను రద్దు చేసుకొని శనివారం ఉదయమే హైదరాబాద్ చేరుకున్నారు. దిల్లీలో ఉన్న సీఎం చంద్రబాబు మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. ఆదివారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ మేరకు భౌతిక కాయాన్ని తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాతమ్ముడు,చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మమ్మల్ని విడిచి వెళ్లిపోయాడని బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవలు అందించిన నాయకుడు. మా నుంచి దూరమై మా కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని చంద్రబాబు ట్వీట్ చేశారు.మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. న్నాన్న రామ్మూర్తి నాయుడు మృతి తీవ్ర విషాదం నింపిందని నారా లోకేశ్ అన్నారు. ఆయనతో నా చిన్ననాటి అనుబంధం కళ్ల ముందు కదలాడుతోంది. కన్నీటితో నివాళులు అర్పిస్తున్నా. ఇన్నాళ్లూ ఆయన మాకు కనిపించే ధైర్యం.. ఇకపై చిరకాల జ్ఞాపకం. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. అంతులేని దుఃఖంలో ఉన్న నా సోదరులు, పిన్ని ధైర్యంగా ఉండాలని కోరుతున్నా అని పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
తెలంగాణ
ఆదివారం
17-11-2024


# గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చతికిలబడిపోతోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ అధినాయకత్వం మీద గుర్రుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమేనని భావిస్తున్న హస్తం నాయకులు.. కారెక్కేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నేత మాల్యాద్రి నాయుడు, ఇతర నాయకులు గులాబీ గూటికి చేరారు. వీరందరికి తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

## అనేక కొర్రీలతో బోనస్‌కు డుమ్మా

### జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అబద్దపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో అనేక కొర్రీల పేరుతో డుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420 హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళ్లు చెయ్యలేదని, వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెడ్తె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్దపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

# లగచర్ల ఘనటలో మరో ఎనిమిది మంది అరెస్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** లగచర్ల దాడి ఘటనలో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని కొడంగల్ పోలిస్టేషన్ నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరందరిని సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. మరికొందరి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నఖిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# ఫిలిప్పీన్స్‌లో మెడికో అనుమానాస్పద మృతి

## సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన స్నిగ్ధగా గుర్తింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విదేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన మరో తెలుగు విద్యార్థి చనిపోవడం కలకలం రేపుతోంది. ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చదువుకుంటున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన చింత స్నిగ్ధ అమనునాస్పద స్థితిలో మృతిచెందారు. అయితే పుట్టినరోజు నాడే స్నిగ్ధ చనిపోవడంతో ఆమె మృతిపై కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌రు మండలంలోని ఇంద్రేశం గ్రామానికి చెందిన చింత స్నిగ్ధ ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చేస్తున్నారు. మనీలాలోని పెర్పెక్చువల్ హెల్త్ యూనివర్సిటీలో మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఆమె పుట్టినరోజున విష్ చేద్దామని ఫ్రెండ్స్ ఆమె గదికి వెళ్లారు. కానీ అప్పటికే స్నధ్గ అనుమానాస్పద స్థితిలో చనిపోయి కనిపించారు. తమ కూతురు చనిపోయిందని తెల్లవారు జామున 3 గంటల సమయంలో సమాచారం రావడంతో విద్యార్థిని స్నిగ్ధ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

## బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు

## కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.



# ఆర్జీయూకేటీ వద్ద మూడెంచల భద్రత

## వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలించిన ఏబీవీపీ కార్యకర్తలు

**బాసర, (క్రైమ్ మిర్రర్):** విద్యార్థిని ఆత్మహత్యపై బాసర ఆర్జీయూకేటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చింది. దీంతో విద్యాలయం వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాన ద్వారం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తరలివస్తుండటంతో బాసర రైల్వే స్టేషన్, అమ్మవారి ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వచ్చినవారిని వచ్చినట్లు అరెస్టు చేసి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అమ్మవారి దర్శనానికొచ్చిన భక్తులను కూడా అనుమానంతో అదుపులోకి తీసుకుంటున్నారు. మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. జర్నలిస్టుల సెల్‌ఫోన్లు తీసుకుని వీడియోలను డిలీట్ చేశారు. ఇక నిజామాబాద్‌లోనూ ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 11న ఆర్జీయూకేటీలో పీయూసీ సెకండియర్ చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం ఉదయం తోటి విద్యార్థినులు టిఫిన్ చేయడానికి పిలువగా రానని చెప్పింది. అనంతరం అరగంట తర్వాత తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించింది. కాగా, విద్యార్థిని గదిలో పోలీసులు ఓ లేఖను స్వాధీనం చేసుకున్నారు. అయితే తమ కుమార్తె బలవన్మరణానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. స్వాతిప్రియ రూమ్‌లో ఉంటున్న స్నేహితురాలికి, మరో విద్యార్థికి గొడవ జరిగిందని, దీనిపై తమ కూతురు గట్టిగా మాట్లాడితే ఆ విద్యార్థి ఆమెను బెదిరించాడన్నారు.

# ప్రతి ఒక్కరూ 10 కాలువలు, గట్లపై ఈత, తాటి వనాలు నాటాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



## కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ

**సిద్ధిపేట, (క్రైమ్ మిర్రర్):** ప్రతి ఒక్కరూ 10 మొక్కలు ప్రభుత్వ స్థలాల్లో , కాలువల్లో గట్లపైన తాటి , ఈత వనాలను నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తాటి చెట్టు నుంచి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని ఈ కాటమయ్య కిట్, ప్రమాదం నుంచి ప్రాణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలా పని చేస్తుందో ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వంతో పాటు శాసనసభ్యుల నిధులు , పార్లమెంటు సభ్యుల నిధులు కూడా వెచ్చించి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్‌లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారు ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలని సూచించారు.తాటి చెట్లు ఎత్తు తక్కువ ఉండేలా కూడా శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. స్థలం ఉంటే బోర్లు వేసి చెట్లను నాటి కాపాడుకోవాలని అన్నారు. బోర్ వేసే ప్రతిపాదన ఇవ్వండి వెంటనే వేయిస్తామని తెలిపారు.ఎక్స్‌గ్రేషియా పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఓవైసీ బ్రదర్స్ పై ఈసీకి ఫిర్యాదు!

## రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారంటూ ఫిర్యాదు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజల మధ్య కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆయన సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీలపై చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, ముంబై పోలీసు కమిషనర్ లకు శివసేన లేఖ రాసింది. ఇటీవల షోలాపూర్ లో జరిగిన ఓ బహిరంగ సభలో వీరు ఇచ్చిన ప్రసంగాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించింది. ఈ మేరకు శివసేన సోషల్ మీడియా ఇంఛార్జ్ రహూల్ కనాల్ పోల్ ప్యానెల్ రాసిన లేఖలో ఓవైసీ సోదరులు తమ ప్రసంగాల ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఓవైసీ సోదరుల ప్రసంగంలో ప్రజాశాంతికి భంగం కలిగించే ప్రకటనలు ఉన్నాయని తెలిపారు. మతం ప్రాతిపదికన శత్రుత్వం, మతాల మధ్య విభజను సృష్టించడం లాంటివి ఉన్నాయని పేర్కొన్నారు. మత సామరస్యానికి విఘాతం కలిగించడం, సమాజంలో అశాంతి సృష్టించడం లక్ష్యంగా ఓవైసీ సోదరుల ప్రసంగం ఉందని, వారి ప్రసంగంలో నేరపూరిత కంటెంట్ స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. వారి ఉద్వేగభరితమైన ప్రసంగాల వల్ల ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఓవైసీ సోదరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఓవైసీ బ్రదర్స్ ప్రసంగం వీడియో ఆధారంగా సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు. చర్యలు తీసుకుంటేనే మరోసారి ఇలాంటివి జరగకుండా ఉంటాయని అధికారులకు తెలిపారు.

# మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో


## ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్

## తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ : మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట

ఎడిటోరియల్

## ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే



**ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.**

నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

## జనగణన...ప్రధాన సమస్యలు !



**శీతాకాల పార్లమెంట్ సమావేశాలు త్వరలోనే జరుగనున్నాయి. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారిని నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది.**

అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్ధతిలో సాగడం మంచిపద్ధతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటిసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజకవర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామి క స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి. మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందన్నది రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.

(ఆధ్యాత్మిక చింతన)

## కార్తీక పౌర్ణమికి పూజలు, వ్రతాలు

**నదీ, సముద్ర స్నానాలకు ప్రాముఖ్యం**

**సాయంత్రం వేళ దీపాలు వెలగించడం ప్రత్యేకత**

కార్తీక పౌర్ణమి హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో ఒకటి. ఈ రోజున ఆకాశంలో చంద్రుడు పూర్తి ప్రకాశంతో ప్రకాశిస్తూ దర్శనం ఇస్తాడు. ఆ రోజు రాత్రి సమయంలో కూడా కాంతి వాతావరణం ఉంటుంది. అందుకే దీనిని దీపాల పండుగ అని కూడా అంటారు. కార్తీక పౌర్ణమి చాలా పవిత్రమైన పండుగగా పరిగణించబడుతుంది. ఈ రోజున విష్ణువు, శివుని పూజిస్తారు. ఈ రోజున పూజించడం దానం చేయడం వల్ల అనేక రెట్లు పుణ్యం లభిస్తుంది. ఈ రోజున కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ఆశించిన ఫలితాలను పొందుతారు. ఈ రోజున స్నానం, దానం, పూజలు చేస్తే సర్వపాపాలు నశించి మోక్షం లభిస్తుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమికు సంబంధించి అనేక పురాణ కథలు ఉన్నాయి. ఈ రోజున శ్రీకృష్ణుడు గీతా ప్రబోధించినట్లు ఓ నమ్మకం. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో కార్తీక పూర్ణిమను వివిధ రకాలుగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలు నదులలో స్నానాలు చేస్తారు, దీపాలు దానం చేస్తారు. ప్రత్యేక పూజలను చేస్తారు. ఈ రోజు దానం చేయడం వలన చాలా పుణ్యం లభిస్తుందని ఓ నమ్మకం. ఈ రోజున విష్ణువు లక్ష్మీదేవి లతో పాటు శివుడుని పూజిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున చంద్రుడు.. కుజుడు ఒకరి రాశిలో మరొకరు ఉంటారు. దీంతో ఈ రోజున అరుదైన యోగాలు ఏర్పడుతున్నాయి. కార్తీక పౌర్ణమి నాడు అర్ధరాత్రి గజకేసరి రాజయోగం ఏర్పడుతోంది. ఈ రోజున బుధాదిత్య రాజ్యయోగం కూడా ఏర్పడుతోంది. ఆ తర్వాత 30 ఏళ్ల తర్వాత కార్తీక పౌర్ణమి నాడు శశ రాజయోగం ఏర్పడుతుంది. శని 30 సంవత్సరాల తర్వాత కుంభరాశిలోకి ప్రవేశిస్తున్నాడు. అటువంటి పరిస్థితిలో కార్తీక పౌర్ణమి రోజున దానాలు చేసినా అనేక రకాల ఫలితాలు దక్కుతాయని నమ్మకం.కార్తీక పౌర్ణమి రోజున నదీ స్నానమాచరిస్తారు. నదీ తీరం వద్ద దీపాలు వెలిగిస్తారు.




## శబరిమలకు ప్రత్యేక రైళ్లు

అనంతపురం, నవంబర్ 14 (ఆర్‌ఎన్‌ఎ): ప్రయాణికుల రద్దీ నియంత్రణకు శబరిమలకు గుంతకల్లు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కాచిగూడ-కొట్టాయం-కాచిగూడ (వయా గుత్తి) ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాచిగూడ-కొట్టాయం (నం. 07133) రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో కాచిగూడలో మధ్యాహ్నం 3-40 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6-50 గంటలకు కొట్టాయం చేరుతుందన్నారు.దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07134) ఈ నెల 15, 22, 29 తేదీల్లో కొట్టాయంలో రాత్రి ఎనిమిదిన్నరకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి 11-40 గంటలకు కాచిగూడకు చేరుతుందన్నారు. అలాగే హైదరాబాదు-కొట్టాయం (నం. 07135) రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 19, 26 తేదీల్లో మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులో బయలుదేరి, మరుటిరోజు మధ్యాహ్నం 4-10 గంటలకు కొట్టాయం చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07136) ఈ నెల 20, 27 తేదీల్లో కొట్టాయంలో సాయంత్రం 6-10 గంటలకు బయలుదేరి మరుటిరోజు రాత్రి 11-45 గంటలకు హైదరాబాదుకు చేరుతుందన్నారు. నాందేడ్-కొల్లాం (నం 07139) ప్రత్యేక రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 16న నాందేడ్‌లో ఉదయం 8-20 గంటలకు బయుదేరి మరుసటి రోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07140) ఈనెల 18న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12 గంటలకు నాందేడ్‌కు చేరుతుందన్నారు. మౌలాలి-కొల్లాం ప్రత్యేక రైలు (నం. 07141) (వయా గుంతకల్లు) ఈనెల 23, 30 తేదీల్లో మౌలాలిలో మధ్యాహ్నం 2-45 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగుప్రయాణపు రైలు (నం. 07142) ఈ నెల 25, డిసెంబరు 2న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1 గంటకు మౌలాలికి చేరుతుందని వివరించారు.

# రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మచ్చ సుధాకర్ ఎన్నిక



గండిపేట్(క్రైం మిర్రర్): రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భావన ఋషి నగర్ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో పద్మశాలి రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఎన్నికల అధికారులుగా వేముల వెంకన్న, కాశిగారి యాదగిరి, ఏర్వ సత్యనారాయణ, కోట జనార్ధన్, చిప్ప లక్ష్మి నర్సింహ్మమూర్తిలు వ్యవహరించారు. రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా చేసినటువంటి మచ్చ సుధాకర్‌ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా యువజన, చేనేత, మహిళా, మీడియా, పురోహితుల, డాక్టర్స్, న్యాయవాదులు విభాగంగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సహాయ కార్యదర్శులు ఎంపిక చేశారు. ఎన్నుకున్న వారికి నియామకపత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ సుధాకర్ మాట్లాడుతూ పద్మశాలి నాయకత్వం చాటాలని పిలుపునిచ్చారు. ఎంపికైన వారు కింది స్థాయి కమిటిలను ఏర్పాటు చేయలని తెలిపారు. పద్మశాలి అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాడాలన్నారు. రంగారెడ్డి జిల్లా యువన అధ్యక్షులుగా కొంపల్లి జగదీష్, మీడియా సెల్ అధ్యక్షులుగా పగిడిమర్రి సూర్యనారాయణ. ఉపాధ్యక్షులుగా గద్దె యాదగిరి, అంకం గోపాల్, కోట శ్యామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సంకురి నరేందర్, కోశాధికారిగా శిరందాస్ నరేందర్, సహాయ కార్యదర్శిగా వర్కల చందు, కార్యవర్గ సభ్యులుగా బొడ్డు మనోహర్, ఏర్వ శివకుమార్, శిరందాస్ ప్రభాకర్, అంకం జగన్,కోట సాయికుమార్, ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, కాశిగారి యాదగిరి, సంకూరి జయప్రకాష్, ఉస్కెమూరి విజయ్, ఉస్కెమూరి శ్రీనివాస్, దొంత రాజు, బిర్రు రాదాకృష్ణ, మునగపాటి వెంకటేష్, బస శ్రీనివాస్, మస్న రవి, రాపోలు సత్తయ్య, యాంజల మహేష్‌రాజ్, సిద్రాల రాజు, సామాల యాదయ్య, కొంకతి ఆంజనేయులు, కోట ఉమా, రంగారెడ్డి జిల్లా స్థాయి పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి

### కొత్తగూడెం నుండి వీఎం బంజర వైపు వెళుతుండగా ప్రమాదం

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ శివారు వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు ఘటన స్థలంలోనే మృతిచెందారు... గ్రామస్తులు పోలీసు వారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పురోహితులుగా విధులు నిర్వహిస్తున్న చిలుమూరి సతీష్ కుమార్ శర్మ అతని భార్య లక్ష్మీ హిమబిందు, అలాగే 10 సంవత్సరాలు వయసు గల కుమారుడుతో కొత్తగూడెం నుంచి వీఎం బంజర వైపు వెళుతుండగా తిప్పనపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోని తీవ్ర గాయాలతో సతీష్ కుమార్ శర్మ అతని కుమారుడు చనిపోయారు. తీవ్ర గాయాలైన ఆమె భార్యను వెంటనే స్థానికులు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న చేరుకొని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలి...

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ శనివారం పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని,మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ : కళ్యాణ లక్ష్మి చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పిట్లం మండలం కుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పంపిణీ చేశారు.లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.లబ్ధిదారులు జక్కపురం అంజవ్వ,చాకలి నాగమణికి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశ పెడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల తహసీల్దార్ వేణుగోపాల్,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మిగ హన్మాండ్లు,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,కుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభు శెట్టి సంతోష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉచిత మందులు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 16 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో పుష్పగిరి కంటి ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పేషెంట్లకు పినపాక ఎమ్మెల్యే పాయం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుష్పగిరి కంటి ఆసుపత్రి మేనేజ్మెంట్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అనేకమంది పేదలకు ఉచిత కంటి వైద్యం చేసి పేద ప్రజల కంటికి వెలుగునిస్తూ అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్నారని భద్రాచలం డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ పేషెంట్ల కొరకు బస్సు సదుపాయం మరియు భోజన సదుపాయాన్ని అందజేసి వారి యొక్క సేవ స్ఫూర్తిని చాటుకున్నారని ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి పుష్పగిరి హాస్పటల్ కి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సునీల్, ఐ డాక్టర్ సంజీవరావు, డాక్టర్ నరేష్ , డాక్టర్ గౌరీ ప్రసాద్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### హామీలను అమలు చేయండి లేదంటే...

## దోషిగా నిలబెడుతాం

### సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హెచ్చరిక

చేవెళ్ళ (క్రైమ్ మిర్రర్ ):ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు హామీలను నిలబెట్టుకోవాలని, లేదంటే ప్రజల ముందు దోషిగా నిలబెడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాలను డిమాండ్ చేశాడు.శనివారం నాడు మొయినాబాద్ మండల సిపిఐ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి పాలమాకుల జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు .సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికలకు ముందు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల హామీలలో చేర్చి వాటిని అమలు చేయకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు.సంక్షేమ పథకాలను అమలు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఐ కార్యకర్తలు శ్రేణులు నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు ఆయన సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కే రామస్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 100 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రను పోరాటాల నేపథ్యాన్ని ప్రజలకు వివరించాలని ఆస్ఫూర్తితో పార్టీని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు రామస్వామి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల సిపిఐ నాయకులు వెంకటయ్య జలీల్ మోహన్ రెడ్డి సత్తయ్య గౌడ్ బోనాల ప్రభాకర్ జహంగీర్ రత్నయ్య నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



గండిపేట్(క్రైం మిర్రర్): స్వా స్వరూప్ సంప్రదాయ జిల్లా సేవా సమితి వారి ఆధ్వర్యంలో అనంత శ్రీ విభూషిత జగద్గురు రామానందచర్య శ్రీ స్వామి నరేంద్ర చార్యజీ జగద్గురు రామానందచార్య దక్షిణపీఠం నానాజీదాం పదుకల దర్శన కార్యక్రమానికి ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం మాజీ మంత్రి కేటీఆర్, సబితాఇంద్రారెడ్డి, యువ నాయకుడు కార్తీక్‌రెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తప్పకుండా వస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుల భుజం తట్టి అందరూ కలిసికట్టుగా పని చేయాలని రాబోయే రోజుల్లో ఉప ఎన్నికలు తప్పకుండావస్తాయని మరోసారి బీఆర్ఎస్ జెండా రాజేంద్రనగర్‌లో రెపరెపలాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, రాముయాదవ్, అరుణ్‌ముదిరాజ్, ఈశ్వర్ నేత, కార్తీక్‌ముదిరాజ్, రిషి స్వస్వరఫ్ సంప్రదాయ జిల్లా సేవా సమితి సభ్యులు దిలీప్ పంచ్ మధుకర్, భీమ్‌రావు, జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 13,478 మంది అభ్యర్థులు.**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 16 :** ఈ నెల 17 మరియు 18 తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్-3 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్తగూడెంలోని 26 పరీక్ష కేంద్రాలు, పాల్వంచలోని 13 పరీక్షా కేంద్రాలు మొత్తం 39 కేంద్రాల వద్ద సుమారుగా 350 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ నెల 17వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది.మరలా సోమవారం 18వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 13,478 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు,మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలి. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుంది. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. మంటను ప్రేరేపించే వస్తువులను గాని,ఇంకు బాటిల్స్ మరియు అనుమతి లేనియే ఇతర వస్తువులను తమ వెంట తీసుకురాకూడదు. మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు,ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే అధికారులు మరియు సిబ్బందికి కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ లు సమావేశం ఏర్పాటు చేశారు.



## తహసిల్దార్ ఎంపీడీవో ల ఆధ్వర్యంలో స్వాములకు అన్న ప్రసాదం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాలధారణ స్వాములకు ప్రతినిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అభివృద్ధి అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,గురు స్వాములు కాముని సత్యనారాయణ,చూడి మధుసూదన్ రెడ్డి, పగిళ్ల వెంకట్ రెడ్డి తీగల శ్రీనివాసరెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య,కళ్లెం కృష్ణారెడ్డి,, కళ్లెం శంభా రెడ్డి,బద్దం ప్రశాంత్ రెడ్డి, కాముని కిరణ్ కుమార్ దేవరకొండ సాయి గడ్డం మహేష్ గునగంటి మహేందర్ మారగాని రమేష్, బొడ్డుపల్లి ఉదయ్, క లింగాల రామచంద్రయ్య, వెంకన్న ,అంజి, లింగమూర్తి, మల్లేష్, మధు వెంకటయ్య తదితర స్వాములు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన విజయవంతం చేయండి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్ ఫరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాంపల్లి మండల మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు ఉద్యోగ సంఘాల మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మహేశ్వరం కృష్ణయ్య, మహేశ్వరం సతీష్ మాల మహానాడు మండల గౌరవాధ్యక్షులు కేతేపల్లి మాజీ సర్పంచ్ కోరే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాదులో ఫరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహ గర్జన విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెరు మాండ్ల ప్రభుదాస్ గిరి స్వామి, ఈద శేఖర్, కోరే సాయిరాం, బేగరి గిరి, అద్వకేట్స్ కోరే శ్రీనివాస్, కోరే కిషన్, జేఏసీ నాయకులు కోరే అశోక్, పెరు మాండ్ల ప్రకాష్, యాదగిరి . మాండ్ల ప్రకాష్, జేఏసీ నాయకులు కోరే అశోక్, యాదగిరి నాయకులు కోరే చెన్న కేశవులు,పెరు మాండ్ల మారయ్య, మేకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే





**జుక్కల్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,పార్టీ కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 2 వ సారి సీపీఎం మండల కార్యదర్శిగా నాంపల్లి చంద్రమౌళి ఏకగ్రీవ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** సీపీఎం పార్టీ నాంపల్లి మండల కార్యదర్శిగా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన నాంపల్లి చంద్రమౌళి ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికైనారు. శనివారం నాంపల్లి లో జరిగిన సీపీఎం మండల 8వ మహాసభలో చంద్రమౌళితో పాటు ఈ కమిటీలో మరో 7 మంది కమిటీని ఎన్నుకున్నారు. సభ్యులుగా వాసిపాక ముత్తి లింగం, కొమ్ము లక్ష్మయ్య, నాంపల్లి రమణ, పల్లేటి వెంకటయ్య, కొమ్ము ముఖేష్,గడ్డం ఎల్లెష్ నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేశారని, పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. పేద ప్రజల సమస్యల కోసం ఇండ్లు ఇండ్ల స్థలాలు, పెన్షన్స్ రేషన్ కార్డులు మండలంలో ఉన్నటువంటి కిష్టరాంపల్లి ప్రాజెక్టు సాధనకై తక్షణమే అధిక నిధులు కేటాయించి డిపిఆర్ ఆమోదం తీసుకొని పర్యావరణ అనుమతులు ఇవ్వాలని, త్వరితగతన పూర్తి చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారలు దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని చేతివృత్తి దారులని ఆదుకోవాలని, వివిధ సమస్యలపై ఎర్రజెండా పోరాటాలు చేస్తామన్నారు. కార్మిక కర్షకుల కోసం ఎర్రజెండా అండగా ఉంటుందని, వారి పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కమిటీ నియామకం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, ఆద్వర్యంలో జరిగిందనీ తెలిపారు.





## జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా:ఎమ్మెల్యే

**జుక్కల్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.బిచ్కుంద మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యేతో వారి సమస్యలను తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వీలైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.జుక్కల్ నియోజకవర్గంలో రోడ్లు,మౌలిక సదుపాయాలు,విద్య,వైద్యం,వ్యవసాయం మెరుగుపరచడమే తన ప్రాథమిక లక్ష్యమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరియు జుక్కల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు సూచించారు.

## గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరగడానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పరీక్షల సందర్భంగా రెండు రోజులు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని డీఎస్పీ తెలిపారు. అలాగే, పట్టణం, మండలంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు టీఎస్‌పీఎస్సీ నిర్దేశించిన అన్ని నియమాలు, నిబంధనలు పాటించాలని కోరారు.ఈ సమావేశంలో ఒన్ టౌన్, టూ టౌన్, రూరల్, హాలియా, నాగార్జునసాగర్ సీఐలు కోట కరుణాకర్, పి. నాగార్జున, కె. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## కిన్నెరసాని లో పుట్టి ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 16 :** జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం మరియు కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు. కిన్నెరసాని నీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టి లో ప్రయాణించిన కలెక్టర్ అధికారులకు పర్యాటకులకు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు.ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు.

# లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

## ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు

## ఇలాంటి ఘటనలు సహించబోమన్న చైర్మన్



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

# ఎన్నికల వేళ పరస్పర విమర్శలు

## ఎన్నికల సంఘానికి బిజెపి, కాంగ్రెస్‌ల ఫిర్యాదు

## సంయమనంగా ఉండాలంటూ ఇసి లేఖ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భాజపా, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఈసీ.. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల కమలదళం ఫిర్యాదు చేసింది. మరోవైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఇదే తప్పిదానికి పాల్పడ్డారంటూ హస్తం పార్టీ సైతం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే తమ నేతలపై వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అధికారిక వివరణ ఇవ్వాలని ఇరుపార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులనూ రెండు పక్షాలకు చేరవేసింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా మెలగాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపైనే ఉందని పేర్కొంది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తుచేసింది. ఇదిలా ఉండగా.. ఝార్ఖండ్‌లో ఇప్పటికే ఒకదశ ఎన్నికలు ముగిశాయి. ఈ నెల 20న ఝార్ఖండ్ రెండోదశతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# ప్రాణం తీసిన సెల్ ఫోన్ వ్యసనం..

## ఆరేళ్ల బాలుడు మృతి

**కర్నూలు, (క్రైమ్ మిర్రర్):** అప్పటి వరకు కళ్ల ముందు ఆడుకున్న పిల్లాడు, సరదాగా బంధువులతో కలిసి తిరిగిన వాడు.. అనుకోని ప్రమాదంలో చిక్కుకుంటాడని ఎవరూ ఊహించలేదు. అల్లారు ముద్దుగా ఇంట్లో సందడి చేసే చిన్నారి.. ఆ సందడిలోనే కనుమరుగవుతాడని అనుకోలేదు. అప్పటి వరకు అమ్మ అంటూ ఆప్యాయంగా పిలిచిన పిలుపులు కాస్తా%ౌ% భయంతో పెట్టే కేకలుగా మారగా, ఆ తల్లి తల్లడిల్లిపోయ దృశ్యం కనిపించింది. కాస్తా వేడి నీళ్లతో స్నానం చేయించేందుకే వెనుకాడే కన్న తల్లికి.. సలసలలాడే వేడి సాంబురు గిన్నెలో పడి అల్లాడుతున్న కొడుకుని చూసి గుండె ఆగినంత పనైది. ఈ హృదయ విదారక ఘటన కర్నూలు జిల్లాలోని చోటుచేసుకుంది. తెలంగాణాలోని గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడుకు చెందిన వీరేశ్ కుటుంబం.. జీవనోపాధి కోసం కర్నూలు జిల్లా గోనేగండ్ల మండలంలోని ఎన్ గోడు గ్రామానికి వలస వెళ్లింది. అక్కడి బంధువులతో కలిసి జీవిస్తోంది. వీరేశ్‌కు ముగ్గురు పిల్లలు.. వారిలో ఇద్దరు ఆడపిల్లలు కాగా, ఓ అబ్బాయి. ముగ్గురు పిల్లల అల్లరితో ఎప్పుడూ సరదాగా ఉండే ఇంట్లో.. అనుకోని విషాదం చోటుచేసుకుంది.వీరేశ్ బంధువుల ఇంట్లో శుభకార్యం జరుగుతుండడంతో అంతా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. పెద్దలంతా పనుల్లో ఉండగా, పిల్లలు సరదాగా ఆడుకుంటున్నారు. ఈ సమయంలోనే మొబైల్ ఫోనుకు బాగా అలవాటు పడిన వీరేశ్ కొడుకు జగదీస్ (6).. ఫోన్ చూస్తూ అక్కడే తిరుగుతున్నాడు. అక్కడే ఉన్నాడుగా అని వారి పనుల్లో మునిగిపోయిన పెద్దలు, తల్లిదండ్రులకు.. ఆ ఫోన్ రూపంలో మృత్యువుకు దారి దొరుకుతుందని అనుకోలేదు. ఎక్కడికీ వెళ్లకుండా, ఎలాంటి ప్రమాదాల జోలికి వెళ్లకుండా%ౌ% ఫోన్ చూస్తూ ఒక్కచోటే ఉంటాడులే అనుకున్న వారి తల్లిదండ్రులకు.. ఒక్కసారిగా పెద్దపెట్టున బాలిడి కేకలు వినిపించాయి.

# వాజ్‌పేయ్ పునాదులు వేస్తే..

# మోడీ బలోపేతం చేశారు

## ఆర్థికంగా బలమైన దిశగా భారత్ పయనం

## భారత యువతకు ప్రపంచాన్ని శాసించే శక్తి

## దేశ రాజకీయాల్లో తెలుగుదేశం ఎప్పుడూ ముందే

## హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో బాబు



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించిందని ఏపి సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భాజపాకి వాజ్‌పేయి పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోందని, రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని అన్నారు. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు.సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. గత వైకాపా పాలనలోనూ..ఇప్పుడూ ఇలాంటి దురాగతాలు లెక్కకు మిక్కిలి చోటుచేసుకోవడం దారుణమన్నారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని. వ్యక్తిత్వ హననం జరుగుతోందన్నారు.

# బిజెపిని గెలిపిస్తే వనరుల దోపిడీ

## ప్రచారంలో సిపిఎం నేత బృందాకారత్

**రాంచి,(క్రైమ్ మిర్రర్):** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. సిపిఎం అభ్యర్థి లఖన్ లాల్ మండల్‌కు మద్దతుగా జమ్తాడ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బృందాకరత్ ప్రసంగించారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో నిత్య వనరులను కాపాడుతూ వస్తున్న సిపిఎంను గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని బృందాకరత్ అన్నారు.

# టిడ్కో రుణాలు తీరుస్తాం..

## టిడ్కో ఇళ్ల లోన్లు ఒక నెల వాయిదా వేసాం

## హడ్కో నుంచీ రుణం ప్రభుత్వమే తీసుకుంటుంది

## టిడ్కో ఇళ్లపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి.. అయితే, టిడ్కో ఇళ్ల అంశంపై సభలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారాయణ.. టిడ్కో ఇళ్ల లోన్లు ఒక నెల వాయిదా వేయాలని బ్యాంకులకు లేఖ రాశామని తెలిపారు.. హడ్కో నుంచీ రుణం ప్రభుత్వమే తీసుకుని టిడ్కో రుణాలు తీరుస్తాం అని వెల్లడించారు. లబ్ధిదారులను మార్చేయడం, డీడీలు కట్టించుకుని బ్యాంకులో వేయలేదు అన్నదానిపై దర్యాప్తు జరిపిస్తారని స్పష్టం చేశారు.. పూర్తయిన ఇళ్లకు ముందుగా సౌకర్యాలు ఇస్తాం అన్నారు.. 2018-19 లో నిర్ణయించిన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్లు కేటాయిస్తాం అని వెల్లడించారు మంత్రి నారాయణ. ఇక, అసెంబ్లీలో కీలక తీర్మానం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.. 2024-25 సంవత్సరానికి ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధుల కేటాయంపుపై అసెంబ్లీలో నోట్ ఆన్ డిమాండ్స్ ప్రవేశపెట్టారు మంత్రి నిమ్మల రామానాయుడు.. భారీ, మధ్య తరహా ప్రాజెక్ట్ లకు 15,513 కోట్ల రూపాయలు కేటాయింపు కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు నిమ్మల.. అలాగే చిన్న నీటి తరహా ప్రాజెక్టులకు 1,227 కోట్ల రూపాయల నిధులు కేటాయంపు కోరుతూ మరో తీర్మానం ప్రవేశపెట్టారు.. ఇక, టిడ్కో ఇళ్ళ నిర్మాణాలపై శాసన సభలో చర్చ కొనసాగుతోంది.. మరోవైపు.. జలవనరులు శాఖ మంత్రి రామానాయుడుతో రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ అయ్యారు.. రాయచోటి నియోజకవర్గ నీటి సమస్యలపై చర్చించారు.. శ్రీనివాసపురం, అడవిపల్లె రిజర్వాయర్ బ్యాలెన్స్ పనులు పూర్తికి 156 కోట్లు మంజూరు చేయాలని కోరారు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. కాగా, ఈ రోజు శాసన సభ సమావేశాలు ప్రారంభం కాగానే సభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.. ఏపీ శాసనసభ మాజీ సభ్యులు కెంబూరి రామ్మోహనరావు, పాలపర్తి డేవిడ్ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, అడుసుమిల్లి జయప్రకాష్, శ్రీమతి మాగుంట పార్వతమ్మ మరియు శ్రీ రెడ్డి సత్యనారాయణ మరియు మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాప తీర్మానం పెట్టారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188




# దుబాయ్‌లో ఎయిర్ ట్యాక్సీ నిర్వహణకు రంగం సిద్ధం

దుబాయ్‌లో ఎయిర్ ట్యాక్సీల నిర్వహణకు రంగం సిద్ధమవుతుంది. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఏరియల్ ట్యాక్సీలు నడిచేందుకు వీలుగా 'వెర్టిపోర్ట్'(ఎయిర్ టేకాఫ్, ల్యాండింగ్ అయ్యే ప్రదేశం)లను ఏర్పాటు చేసేందుకు అక్కడి స్థానిక ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌కు దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అంగీకారం తెలిపారు. దాంతో దుబాయ్ మొదటిసారి అర్బన్ ఏరియల్ ట్రాన్స్‌పోర్ట్ సేవలందించే దిశగా ప్రయత్నాలు చేస్తుంది. 3,100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబోయే వెర్టిపోర్ట్‌లో టేకాఫ్, ల్యాండింగ్ జోన్‌లు, ఎయిర్‌క్రాఫ్ట్ ఛార్జింగ్ స్టేషన్లు, టాక్సీ పార్కింగ్ ప్రాంతాలను సిద్ధం చేయనున్నారు. ఏటా సుమారు 1,70,000 మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ప్రపంచ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఎయిర్ కండిషన్డ్ వెర్టిపోర్ట్‌లను సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ కంపెనీల సహకారం తీసుకోనున్నారు. జాబీ ఏవియేషన్, సైపోర్ట్ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌కు తమ సేవలందించనున్నాయి. జాబీ ఏవియేషన్ విమానాల తయారీ, కార్యకలాపాలకు బాధ్యత వహిస్తుంది. స్కైపోర్ట్ మౌలిక సదుపాయాల రూపకల్పన, నిర్వహణను పర్యవేక్షిస్తుంది. రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్‌టీఏ) కొత్త ప్రాజెక్ట్‌ను ప్రస్తుత రవాణా వ్యవస్థలతో అనుసంధానిస్తుంది. ఈ ఎయిర్‌ట్యాక్సీ సర్వీసులను 2026 ప్రారంభంలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

జాబీ ఏవియేషన్ తయారు చేసిన ఏరియల్ టాక్సీ ఎస్4 మోడల్ సున్నా ఉద్గారాలతో పర్యావరణ అనుకూలమైన ఎలక్ట్రిక్ వాహనంగా ప్రసిద్ధి చెందింది. అది నిలువుగా టేకాఫ్, ల్యాండ్ అవ్వగలదు. దీని గరిష్ట వేగం 321 కిమీ/గం. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 160 కి.మీ వరకు ప్రయాణిస్తుంది. ఎస్4 ఒక పైలట్, నలుగురు ప్రయాణీకులను తీసుకువెళ్లగలదు. సంప్రదాయ హెలికాప్టర్‌ల కంటే చాలా తక్కువ శబ్దం చేస్తూ ప్రయాణిస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆర్‌టీఏ జనరల్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (జీసీఏఏ), దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (డీసీఏఏ), స్కైపోర్ట్, జాబీ ఏవియేషన్‌లు ఏరియల్ టాక్సీ సేవలకు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి.




## మెటాపై రూ.6,972 కోట్ల జరిమానా!

ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై యురోపియన్ కమిషన్ భారీ జరిమానా విధించింది. యాంటీట్రస్ట్ నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను మెటాకు ఏకంగా 800 మిలియన్ యూరోలు(840 మిలియన్ డాలర్లు-రూ.6,972 కోట్లు) పెనాల్టీ విధించింది. మెటా తన మార్కెట్ గుత్తాధిపత్యాన్ని వినియోగించుకుని ఆన్‌లైన్ క్లాసిఫైడ్ యాడ్స్ వ్యాపారంలో పోటీ వ్యతిరేక విధానాలను అవలంబించిందని యూరోపియన్ కమిషన్ తెలిపింది. 'యూరోపియన్ యూనియన్ యాంటీట్రస్ట్ నిబంధనలను ఉల్లంఘించినందుకు మెటా సంస్థపై దాదాపు రూ.6,972 కోట్లమేర పెనాల్టీ విధించాం. నిబంధనలకు విరుద్ధంగా ఫేస్‌బుక్ మార్కెట్ స్పేస్‌ను వినియోగించుకుంటుంది. ఫేస్‌బుక్‌లో తనకు పోటీగా ఉన్న ఇతర ప్రకటన ఏజెన్సీలకు సంబంధించి ఆన్‌లైన్ క్లాసిఫైడ్ అడ్వర్టైజ్‌మెంట్ సర్వీసెస్‌పై అననుకూల వ్యాపార పరిస్థితులను అమలు చేసింది. ఫేస్‌బుక్ వినియోగదారులకు మార్కెట్‌స్పేస్ యాక్సెస్ ఇస్తూ పోటీ వ్యతిరేక విధానాలను అవలబిస్తుంది. దాని ద్వారా ఫేస్‌బుక్ తన మార్కెట్ గుత్తాధిపత్యంతో నిబంధనలను దుర్వినియోగం చేస్తోంది. దాంతోపాటు చట్టవిరుద్ధంగా ఫేస్‌బుక్ వినియోగదారులకు అవసరం ఉన్నా లేకపోయినా ప్రకటనలను జొప్పిస్తోంది' అని యురోపియన్ కమిషన్ ఆరోపించింది. కంపెనీ స్పందన యురోపియన్ కమిషన్ లేవనెత్తిన ఆరోపణలకు ఎలాంటి రుజువులు లేవని మెటా తెలిపింది. ఈ అంశంపై అప్పీలుకు వెళుతామని స్పష్టం చేసింది. మెటా తన ప్రకటనదారుల నిబంధనలకు కట్టుబడి ఉందని తెలిపింది.

## కేటీఎం దూకుడు.. ఒకేసారి మార్కెట్లోకి 10 కొత్త బైక్‌లు




న్యూఢిల్లీ: ప్రీమియం బైక్స్ తయారీలో ఉన్న ఆస్ట్రియన్ కంపెనీ కేటీఎం పూర్తి స్థాయిలో ఉత్పత్తులను అందించడం ద్వారా భారత్‌లో తన మార్కెట్ ఉనికిని పెంచుకోవాలని చూస్తోంది. నాలుగు విభాగాల్లో అంతర్జాతీయంగా లభించే 10 కొత్త బైక్స్‌ను భారత మార్కెట్లో కంపెనీ ప్రవేశపెట్టింది. వీటి ధరలు రూ.4.75 లక్షలతో మొదలై రూ.22.96 లక్షల వరకు ఉంది.%'అంతర్జాతీయంగా కొన్నేళ్లుగా కేటీఎం అమ్మకాలను పెంచుకోగలిగింది. ప్రత్యేకించి బజాజ్ ఆటోతో భాగస్వామ్యం తర్వాత ఎగుమతులు అధికం అయ్యాయి. మహారాష్ట్ర చకన్‌లోని బజాజ్ ప్లాంటులో తయారైన బైక్స్‌ను 120కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తోంది. గత ఏడాది కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 3.7 లక్షల మోటార్‌సైకిళ్లను విక్రయించింది' అని కేటీఎం%-%స్పోర్ట్‌మోటార్‌సైకిల్ జీఎంబీహెచ్ ఆసియా, పసిఫిక్, మిడిల్%-%ఈస్ట్, ఆఫ్రికా సేల్స్ వైస్ ప్రెసిడెంట్ పీటర్ పెర్బర్‌స్లాగర్ తెలిపారు. అమ్మకాలలో భారత్ వాటా 40 శాతమని, ఇక్కడి మార్కెట్లో అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటి వరకు కంపెనీ పూర్తి ఉత్పత్తి శ్రేణిని దేశీయంగా అందించలేదని వివరించారు. చకన్ ప్లాంటు నుంచి 500 సీసీలోపు సామర్థ్యంగల 12 లక్షల యూనిట్ల కేటీఎం బైక్‌లు ఎగుమతి అయ్యాయి.

## డ్రీమ్‌హాక్ ఇండియా 2024: హైదరాబాద్‌లో గ్రాండ్ ఫినాలే..

డ్రీమ్‌హాక్ ఇండియాలో ఒమెన్ ఇంటెల్ క్యాంపస్ క్వెస్ట్ సీజన్ 2 గ్రాండ్ ఫినాలేను హెచ్‌పీ ప్రకటించింది. గత మూడు నెలలుగా.. భారతదేశం అంతటా 1,600 జట్లకు చెందిన 8,000 మంది ప్లేయర్స్ వివిధ రౌండ్లలో పోరాడారు. కాగా ఇప్పుడు ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే గ్రాండ్ ఫినాలేలో టాప్ ఆరు జట్లు పోటీపడనున్నాయి. ఇందులో విజేతకు రూ.5 లక్షల బహుమతిని అందజేస్తారు. గ్రాండ్ ఫినాలే నవంబర్ 15 నుంచి 17వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో సందర్శకులు హెచ్‌పీ ఇంటరాక్టివ్ ప్రోడక్ట్ బూత్‌లలో బ్రాండ్ గేమింగ్ సొల్యూషన్‌లకు సంబంధించిన ఎక్స్పీరియన్స్ కూడా పొందవచ్చు. ఆసక్తి కలిగిన సందర్శకులు కూడా ఈ ఈవెంట్‌లో పాల్గొనవచ్చు. దీనికోసం టికెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సందర్శకులు తమ అభిమాన ప్రో ప్లేయర్‌లు, గేమింగ్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లను కలవడానికి కూడా ఓ మంచి అవకాశాన్ని పొందుతారు.






## అనిల్ అంబానీకి అంతలోనే మళ్లీ భారీ ఎదురుదెబ్బ!

ఆర్థిక కష్టాలు తొలగిపోతున్నాయి.. అప్పులన్నీ దాదాపుగా తీరిపోయాయి.. నష్టాలు పోయి లాభాలు కూడా పలకరించాయి. ఇ?క అంతా ఆనందమే అనుకుంటున్న సమయంలో రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి మళ్లీ భారీ ఎదురుదెబ్బ తగిలింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీని సమర్పించారంటూ రిలయన్స్ పవర్‌కి, దాని అనుబంధ సంస్థకు భారత క్లీన్ ఎనర్జీ ఏజెన్సీ ఎస్‌ఈసీఐ షోకాజ్ నోటీసు పంపింది. సంస్థలపై క్రిమినల్ చర్యలు ఎందుకు తీసుకోకూడదంటూ సంజాయిషి కోరింది. రిలయన్స్ పవర్‌కు చెందిన ఒక యూనిట్ విదేశీ బ్యాంక్ గ్యారెంటీకి సంబంధించిన నకిలీ ఎండార్స్‌మెంట్‌ను సమర్పించిందనే ఆరోపణలపై రిలయన్స్ పవర్‌ను, దాని యూనిట్‌ను మూడేళ్లపాటు వేలంలో పాల్గొనకుండా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ గత వారం నిషేధించింది. రిలయన్స్ పవర్‌కు అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ ఎన్‌యూ బీఈఎస్ఎస్ సమర్పించిన బ్యాంక్ గ్యారెంటీ కూడా నకిలీదని ఎస్‌ఈసీఐ తన నవంబర్ 13 నాటి నోటీసులో పేర్కొంది. ఈ చర్య తర్వాత, గురువారం బీఎస్ఈలో రిలయన్స్ పవర్ షేర్లు 1.53 శాతం పడిపోయి రూ.36 వద్ద స్థిరపడ్డాయి. కాగా ఆరోపణలపై రిలయన్స్ పవర్ స్పందిస్తూ.. "మోసం, ఫోర్జరీ, కుట్రలో బాధితులం" అని పేర్కొంది. "దీనికి సంబంధించి ఇప్పటికే థర్డ్ పార్టీపై అక్టోబర్ 16న ఢిల్లీ పోలీస్ ఎకనామిక్ అఫెన్స్ వింగ్‌లో క్రిమినల్ ఫిర్యాదు దాఖలు చేశాం. దాని ఆధారంగా నవంబర్ 11న ఎఫ్ఐఆర్ నమోదైంది. విషయం దర్యాప్తు పరిధిలో ఉంది. న్యాయ ప్రక్రియ కొనసాగుతుంది" అని రిలయన్స్ పవర్ తెలిపింది.

## భారత మార్కెట్లోకి ఎలాన్ మస్క్ స్టార్‌లింక్!

### ప్రభుత్వ నియమనిబంధనలను పాటిస్తానని ప్రకటించిన మస్క్ కంపెనీ

### మార్గదర్శకాల్లో భాగంగా యూజర్ల డేటాను భారత్‌లో నిల్వచేయనున్న సంస్థ




న్యూఢిల్లీ: పలు దేశాలకు ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను అందిస్తున్న ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ భారతీయ విపణిలో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధంచేసుకుంటోంది. భారత చట్టాల ప్రకారం సంస్థను నడిపేందుకు స్టార్‌లింగ్ ముందుకు వచ్చిందని జాతీయ మీడియాలో వార్తలొచ్చాయి. ప్రభుత్వ సవరించిన నియమనిబం ధనల ప్రకారం ఏదైనా విదేశీ కంపెనీ తమ భారతీయ యూజర్ల సమాచారాన్ని దేశీయంగానే నిల్వచేయాల్సి ఉంటుంది. ఇందుకు స్టార్‌లింక్ ఒప్పుకుందని తెలుస్తోంది. ఇప్పటికే కేంద్ర టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో స్టార్‌లింక్ ప్రతినిధులు పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవల(జీఎంపీసీఎస్) లైసెన్స్ మంజూరుకు అనుసరించాల్సిన విధివిధానాలను పాటిస్తామని సంస్థ తెలిపింది. స్టార్‌లింక్ సంస్థ ఇంకా తమ సమ్మతి పత్రాలను సమర్పించాల్సి ఉంది. సమర్పణ పూర్తయితే సంస్థ కార్యకలాపాలు లాంఛనంగా ప్రారంభం కానున్నాయని తెలుస్తోంది. 2022 అక్టోబర్‌లో జీఎంపీసీఎస్ లైసెన్స్ కోసం స్టార్‌లింక్ దరఖాస్తు చేసుకుంది. ఈ రంగంలోని భారత నియంత్రణసంస్థ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్%-%స్పేస్) సంబంధిత అనుమతులను మంజూరుచేయనుంది. ఆలోపు తమ అభ్యంతరాలపై సరైన వివరణ ఇవ్వాలని స్టార్‌లింక్‌ను ఇన్%-%స్పేస్ కోరింది. స్టార్‌లింక్‌కు పోటీగా మరో ప్రపంచ కుబేరుడు జెఫ్ బెజోస్‌కు చెందిన అమెజాన్ సంస్థలో భాగమైన 'ప్రాజెక్ట్ కూపర్'సంస్థ సైతం జీఎంపీసీఎస్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ రెండు సంస్థల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని ఇన్%-%స్పేస్ చైర్మన్ పవన్ గోయంకా చెప్పారు. భద్రతా నియమాలకులోబడి సంస్థ కార్యకలాపాలు కొనసాగించాల్సి ఉంటుందని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మంగళవారం అన్నారు. అగ్రరాజ్యాధినేతగా తన సన్నిహితుడు ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో భారత్‌సహా కీలక శాటిలైట్ ఇంటర్నెట్ సేవల మార్కెట్లలో మెజారిటీ వాటా కైవసంచేసుకోవాలని మస్క్ ఉవ్విళ్లూరుతున్నారు. స్పెక్ట్రమ్ కేటాయింపులు, తుది ధరలపైనే భారత్‌లో స్టార్‌లింక్ భవితవ్యం ఆధారపడిఉంటుంది. భారత ప్రభుత్వం ఇప్పటికే భారతి గ్రూప్‌కు చెందిన వన్‌వెబ్, జియా%-%ఎస్‌ఈఎస్ సంయుక్త సంస్థ అయిన జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్‌కు లైసెన్సులు ఇచ్చింది. వీటికి ఇంకా స్పెక్ట్రమ్ కేటాయింపులు జరగలేదు. అయితే స్పెక్ట్రమ్ కేటాయింపులకు సంబంధించిన సిఫార్సులకు ట్రాయ్ డిసెంబర్ 15వ తేదీలోపు తుదిరూపునివ్వనుంది.

# ప్రతి ఒక్కరూ 10 కాలువలు, గట్లపై ఈత, తాటి వనాలు నాటాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

### కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ



**సిద్ధిపేట, (క్రైమ్ మిర్రర్):** ప్రతి ఒక్కరూ 10 మొక్కలు ప్రభుత్వ స్థలాల్లో , కాలువల్లో గట్లపైన తాటి , ఈత వనాలను నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తాటి చెట్టు నుంచి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని ఈ కాటమయ్య కిట్, ప్రమాదం నుంచి ప్రాణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలా పని చేస్తుందో ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వంతో పాటు శాసనసభ్యుల నిధులు , పార్లమెంటు సభ్యుల నిధులు కూడా వెచ్చించి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్‌లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారు ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలని సూచించారు.తాటి చెట్లు ఎత్తు తక్కువ ఉండేలా కూడా శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. స్థలం ఉంటే బోర్లు వేసి చెట్లను నాటి కాపాడుకోవాలని అన్నారు. బోర్ వేసే ప్రతిపాదన ఇవ్వండి వెంటనే వేయిస్తామని తెలిపారు.ఎక్స్‌గ్రేషియా పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



## కశ్మీర్‌లో కురుస్తున్న మంచు

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్‌లో, బందిపొరా జిల్లా లోని అప్పర్ రీచెస్‌లో, గురెజ్, తులైల్, కంజల్వాన్‌లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండలపైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపొరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి. కశ్మీర్ అందాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

## ఉత్తర్‌ప్రదేశ్ రోడ్డు ప్రమాదం

### నవదంపతులతో మరో ఐదుగురు మృతి



**బిజ్నోర్, (క్రైమ్ మిర్రర్):** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతిచెందారు. వారితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదు మంది ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఓవర్ టేకింగ్ చేస్తున్న సమయంలో.. ఆటోను కారు ఢీకొన్నది. కారు ఢీకొన్న తర్వాత.. సమీపంలో ఉన్న విద్యుత్త స్తంభాన్ని ఆటో ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. డెహ్రాడూన్-నైనిటాల్ హైవేపై ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. కారు వేగంగా ఢీకొట్టడంతో.. ఆటోరిక్షాలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడిపోయారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అక్కడిక్కడే మృతిచెందారు. డ్రైవర్ అజాబ్ సింగ్ ను ఆస్పత్రిని తీసుకెళ్తుండగా అతను ప్రాణాలు కోల్పోయాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు ఎస్పీ అభిషేక్ తెలిపారు.

## పది దాటినా చీకటి.. చీకటి

### ఢిల్లీలో తీవ్రమవుతున్న కాలుష్యం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్నది. గాలిలో తేమ పెరిగినా కొద్ది కాలుష్యం తీవ్రమవుతున్నది. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటింది. భజన్‌పురా ఏరియాలో ఉదయం 10 గంటలైనా మంచుకప్పుకుని చీకటి చీకటిగానే ఉంది. రోడ్లపై విజుబిలిటీ సరిగా లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు ఢిల్లీ సర్కారు, అధికార యంత్రాంగం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం పెద్దగా కనిపించడం లేదు. గ్రేప్ నియమాలు కూడా పొల్యూషన్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. ఉదయం 10 గంటల సమయంలో భజన్‌పురాలో పొగమంచు కమ్ముకుని ఉన్న దృశ్యాలు కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## జగన్ ప్రభుత్వంలో 43 మంది ఆత్మహత్య

### జగన్ హయాంలో రాక్షస పాలన.. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** జగన్ పాలనలో రాక్షస పాలన సాగిందని, ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. శనివారం ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాకపోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. "1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీ కి వస్తాడా అని ఎదురు చూస్తున్న... పిలిపించండి. 2019-24 వరకు రాక్షస పాలన జరిగింది" అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్ పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5 లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతో పాటు ఏపీ ప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టీడ్కో ద్వారా చేశారన్నారు.

# వైకాపా హయాంలో ఆర్థిక అరాచకం

## బడ్జెట్ కూడా పెట్టలేని దుస్థితికి తెచ్చారు.. దేనికీ సరైన లెక్కలు,జమా ఖర్చులు లేవు

- అంకెలగారడీతో ప్రజలను తప్పుదోవపట్టించారు
- పారిశ్రామికవేత్తలు పక్క రాష్ట్రాలకు పారిపోయారు
- చివరకు చిక్కీల పేరిట 175 కోట్లు బకాయి పెట్టారు
- బడ్జెట్‌పై చర్చలో వివరణ ఇచ్చిన మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆర్థిక ఉగ్రవాది పాలన వల్ల ఎపి ఎంతగా నష్టపోయిందో..ఎంతగా వెనక్కి వెళ్లిందో గత ఐదేళ్లలో చూశామని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నాం అని అన్నారు. కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు వీలు లేకుండా చేశారని మండిపడ్డారు. బడ్జెట్‌పై ఆయన శాసనసభలో సమాధానం ఇస్తూ 'ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ఎలా పిలవాలో అర్థం కావట్లేదు. ఐదేళ్లలో ప్రతి శాఖలోనూ ఆర్థిక అరాచకమే జరిగింది. దేనికీ సరైన లెక్కలు, జమా ఖర్చులు లేవు. గత ప్రభుత్వం అంకెల గారడీతో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ సంస్థలను తప్పుదారి పట్టించింది. ఇప్పుటికీ అంకెలగారడీ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.వైకాపా హయాంలో పారిశ్రామికవేత్తలు పక్క రాష్ట్రాలకు పారిపోయారు. చంద్రబాబు వచ్చాక మళ్లీ అనేక మంది వస్తున్నారు. అమరావతి విధ్వంసం.. విశాఖ భూ దోపిడీ మీ అరాచకం కాదా? సంక్షేమం.. అభివృద్ధి.. బ్యాలెన్స్ చేసుకుంటూ బ్జడెట్ ప్రవేశపెట్టాం. రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 90 మంది పారిశ్రామికవేత్తలను కలిశారని పయ్యావుల కేశవ్ తెలిపారు. గతంలో కాంట్రాక్టర్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టారు. గత ప్రభుత్వ వైఖరితో అనేక మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారు. పిల్లలకు ఇచ్చే చిక్కీల బిల్లులు కూడా పెండింగ్‌లో పెట్టారు. ఫీజు రీయంబర్స్ చేయక పోవడంతో కళాశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. మేం వచ్చాక సర్టిఫికెట్లు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టింది. పోలవరం పనులు నిలిపివేసి డయాఫ్రమ్ వాల్ విధ్వంసానికి కారణమయ్యారు. రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదు. సూట్‌కేస్ కంపెనీలు.. బ్రీఫ్‌కేస్ కంపెనీలు.. క్విడ్ ప్రో కో పదాలు పరిచయం చేశారు. గత పాలకులు చేసిన ఇసుక, మద్యం మాఫియా అందరికీ తెలుసన్నారు. చట్టసభల అనుమతి లేకుండా రూ.634 కోట్లు ఖర్చు చేసినట్లు కాగ్ చెప్పింది. అనుమతి లేని ఖర్చులు ఎవరి కోసం చేశారు? ఎందుకు చేశారు? అమరావతికి ఇచ్చిన రూ.15 వేల కోట్లు అప్పుగానా లేక గ్రాంటా అనేది కేంద్రమే చెపుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఢిల్లీకి వెళ్లారంటే వారి వ్యక్తిగత కేసుల కోసమే అని విమర్శించారు. వైసీపీ సర్పంచులు ఉన్న చోట కూడా ఆయా గ్రామాలకు రూ.1450 కోట్లు అందించామని మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. చివరకు చిన్న పిల్లల చిక్కీల బకాయిలు రూ.175 కోట్లు పెట్టి వెళ్లారన్నారు. రహదారులకు రూ.810 కోట్లు కేటాయించామని తెలిపారు. ఒకటో తేదీన ఉద్యోగలకు జీతం అనేది మర్చిపోయిన ఉద్యోగులకు మేలు చేశామని తెలిపారు. రైల్వేజోన్ కు త్వరలోనే భూమి పూజ చేయిస్తామని వెల్లడించారు. 55 వేల కోట్ల జాతీయ రహదారిని రెండున్నరేళ్లలో పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు. కేంద్రం డివెల్యూషన్‌లో రూ.5700 కోట్లు అధనంగా ఈసారి వచ్చిందన్నారు. ప్రతి ఢిల్లీ పర్యటన ఏదో ఒక లబ్ధిని కలుగజేస్తోందని తెలిపారు. క్యాన్సర్‌పై అవగాహనతోపాటు స్క్రీనింగ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. దళిత విద్యార్థులకు నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

## జీ -20 సమ్మిట్ లో పాల్గొనేందుకు పర్యటన



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించబోతున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న %+%20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో ??డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

## త్వరలో 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తాం: మంత్రి సవిత

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** గుంటూరులో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మెగా డీఎస్సీ ఉచిత శిక్షణా తరగతులను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు ప్రభుత్వం అని మరోకసారి నిరూపించిందన్నారు. ఉద్యోగ కల్పన, విద్యా కల్పన, పరిశ్రమల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నది కూటమి ప్రభుత్వం.. డీఎస్సీ నోటిఫికేషన్ ను త్వరలో విడుదల చేస్తామన్నారు. 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్స్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తప్పిదాల మూలంగా విద్యార్థుల భవిష్యత్ ఇప్పట్టికే దెబ్బ తిన్నది అని మంత్రి సవిత పేర్కొన్నారు.ఇక, వెనుకబడిన తరగతుల యువత కోసం ఉచిత స్టడీ సెంటర్ ను ప్రారంభిస్తున్నామని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. గత ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడు.. ప్రతి ఒక్కరికి అప్పుల భారం నెత్తిన మోపి తోక ముడిచి పారిపోయాడు అని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా ప్రధాన కేంద్రాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు, ఆన్ లైన్ కోచింగ్ సెంటర్లు ప్రారంభిస్తున్నాం.. కోచింగ్ సెంటర్లో పాల్గొనే విద్యార్థులు75 శాతం హాజరు పొందినవారికి స్టై ఫండ్ కూడా ఇస్తామన్నారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీ తుంగలో తొక్కి వ్యవస్థను సర్వనాశనం చేశారని మంత్రి సవిత వెల్లడించారు.



## ఘోరంగా మోసపోయిన హీరోయిన్ తండ్రి

- ఉన్నత పదవి ఇస్తామని చెప్పి రూ. 25లక్షలు వసూలు
- పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ తండ్రి జగదీష్ సింగ్ పటానీ మోసానికి గురయ్యారు. ఐదుగురు వ్యక్తులు కలిసి రూ. 25 లక్షల వరకు మోసం చేశారు. ప్రభుత్వ కమీషన్‌లో ఉన్నత పదవి ఇప్పిస్తానని దుండగులు దిశా తండ్రికి హామీ ఇచ్చి చీట్ చేశారు. రిటైర్డ్ డిప్యూటీ ఎస్పీ అయిన దిశా పటానీ తండ్రి జగదీష్ సింగ్ పటానీకి ప్రభుత్వ కమిషన్‌లో ఉన్నత పదవి ఇస్తామని హామీ ఇచ్చి రూ. 25 లక్షల మేరకు మోసం చేశారని బరేలీ పోలీసులు శు క్రవారం తెలిపారు. ఈ ఘటనపై శుక్రవారం సాయంత్రం బరేలీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటన నేపథ్యంలో జగదీష్ పటానీ బరేలీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఐదుగురిపై ఫిర్యాదు చేశారు. ఇందులో శివేంద్ర ప్రతాప్ సింగ్, దివాకర్ గార్గ్, జునా అఖారాకు చెందిన ఆచార్య జైప్రకాష్, ప్రీతి గార్గ్ సహా మరో వ్యక్తి ఉన్నారు. ఈ కేసును మోసం, దోపిడీ కింద నమోదు చేశారు. ఈ విషయమై కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఇంఛార్జ్ మాట్లాడుతూ విచారణ జరుపుతున్నామని, నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దిశా తండ్రి జగదీష్ ప్రస్తుతం రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఉన్నారు. ప్రభుత్వ కమిషన్‌లో ఉన్నత పదవి ఇస్తామని హామీ ఇచ్చిన శివేంద్ర ప్రతాప్ గురించి దిశా తండ్రి పోలీసులకు సమాచారం అందించారు. ఆయనను దివాకర్ గార్గ్, ఆచార్య జైప్రకాష్‌లకు పరిచయం చేశాడు. ఈ వ్యక్తులు తమకు చాలా మంచి రాజకీయ సంబంధాలు ఉన్నాయని, ఈ విధంగా దిశా తండ్రికి ప్రభుత్వ కమిషన్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ వంటి కీలక పదవుల్లో నియమించడంలో సహాయపడతామని ఆరోపించారు. ఆ క్రమంలో శివేంద్రతోపాటు ఇతర వ్యక్తులు తనను రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని జగదీష్ ఆరోపించారు.



## ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ ప్రాజెక్టులో కాంతర నటుడు

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. రానున్న ఈ ప్రాజెక్ట్ రీసెంట్‌గా లాంఛ్ అవ్వగా.. డిసెంబర్‌లో షూటింగ్ స్టార్ట్ చేయనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌లో మరో స్టార్ నటుడు నటించనున్నట్లు తెలుస్తుంది. కాంతారతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న రిషబ్ శెట్టి ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు రిషబ్‌తో పాటు ప్రశాంత్ నీల్ కజిన్. కన్నడ రోరింగ్ స్టార్ శ్రీ మురళిని కూడా ఈ మూవీకి అనుకుంటున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో నిర్మించబోతుండగా.. జనవరి 09 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. తారక్ ప్రస్తుతం వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. వార్ 2 షూటింగ్ అనంతరం ప్రశాంత్ నీల్ సెట్స్‌లో జాయిన్ అవ్వనున్నాడు. మరోవైపు ప్రశాంత్ నీల్ కూడా సలార్ 2 ప్రాజెక్ట్‌ను రీసెంట్‌గా మొదలుపెట్టాడు.



## వంగా సందిప్‌రెడ్డితో ప్రభాస్ మూవీ

గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్. కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్దం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్ధంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.





## పాన్ ఇండియాకు రీచ్ అయ్యేలా.. పీరియాడిక్ కథలో అల్లు అర్జున్

సినీరంగంలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుంది. అలాంటి వాటిలో త్రివిక్రమ్, అల్లు అర్జున్ కాంబో ఒకటి. వీరిద్దరి కలయికలో వచ్చిన జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో చిత్రాలు ప్రేక్షకుల్ని ఎంతగానో అలరించాయి. తాజాగా ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతున్న విషయం తెలిసిందే. 'పుష్ప-2' రిలీజ్ తర్వాత అల్లు అర్జున్ ఈ ప్రాజెక్ట్‌లో జాయిన్ కాబోతున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై యస్.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ ఒకటి ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. పీరియాడిక్ కథాంశంతో దర్శకుడు త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని, తన గత చిత్రాలకు భిన్నంగా పాన్ ఇండియాకు రీచ్ అయ్యేలా ఈ కథను తీర్చిదిద్దుతున్నారని తెలిసింది. బన్నీకి ఉన్న గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సబ్జెక్ట్ విషయంలో త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెబుతున్నారు. జూన్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. త్రివిక్రమ్, అల్లు అర్జున్ కాంబినేషనలో రాబోతున్న ఈ నాలుగో చిత్రంపై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.

## ఈ ఏడాది కలిసొచ్చింది


"మట్కా' చిత్రంలో సుజాత అనే అమాయకమైన అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. మూడు భిన్నమైన కాల వ్యవధుల్లో నా క్యారెక్టర్ సాగుతుంది. ఒక జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ ఎమోషనల్‌గా ఉంటుంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్' చిత్రంతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న ఈ భామ తాజాగా 'మట్కా' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నది. వరుణ్‌తేజ్ హీరోగా కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'ఈ ఏడాది బాగా కలిసొచ్చింది. 'లక్కీ భాస్కర్' విజయం సాధించింది. ఇప్పుడు 'మట్కా' విడుదలకానుంది. ఇదే నెలలో 'మెకానిక్ రాకీ' రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఇలా ఒకే నెలలో మూడు చిత్రాలు రావడం స్పెషల్ మూమెంట్‌గా భావిస్తున్నా' అని చెప్పింది. 'మట్కా' సినిమాలో తాను పోషించిన సుజాత పాత్ర గురించి మాట్లాడుతూ 'తను ఎప్పుడు ఆశావహదృక్పథంతో కనిపిస్తుంది. హీరో వాసు జీవితంలో ఓ వెలుగులా ఉంటుంది. ప్రతీ అమ్మాయి నా పాత్రతో కనెక్ట్ అవుతుంది. ముఖ్యంగా భిన్న కాలాల్లో నా పాత్ర పరివర్తన చెందే తీరు ఆసక్తికరంగా అనిపిస్తుంది. యుక్త వయస్సు పాత్రలో వింటేజ్ లుక్‌లో కనిపిస్తాను. ఆ తర్వాత జీవితంలోని దశలు మారేకొద్ది నా లుక్స్ మారుతుంటాయి. ఇది పీరియాడిక్ డ్రామా కాబట్టి ఈ సినిమా విషయంలో చాలా హెూమ్‌వర్క్ చేశాను' అని చెప్పింది. నటిగా అన్ని జోనర్స్ ఇష్టమేనని, ప్రేక్షకులకు గుర్తుండిపోయే బలమైన పాత్రలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నానని మీనాక్షి చౌదరి పేర్కొంది.

## డబ్బింగ్ స్టూడియో రష్మికా..



కన్నడ భామ రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంఛైజీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ బ్యూటీ డబ్బింగ్ స్టూడియోలో ఉన్న స్టిల్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్స్‌ను షేర్ చేసుకుంది. శ్రీవల్లి పాత్రకు డబ్బింగ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పుడు వినోదం, ఆటలు ముగిశాయి. బిజినెస్ నుంచి దిగిపోవాల్సిన టైం వచ్చేసింది. పుష్ప షూటింగ్ దాదాపు పూర్తయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయింది. ప్రస్తుతం సెకండాఫ్ డబ్బింగ్ కొనసాగుతోంది. సినిమా ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌ప్రీరియన్స్ అందించడం పక్కా. వెయిట్ చేయలేక పోతున్నానంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్నా. ఇప్పుడీ స్టిల్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు పుష్ప మూవీ లవర్స్. ఫస్ట్ పార్టుకు సూపర్ హిట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే విడుదలైన పాటలు చెబుతున్నాయి.

## కంగువా స్పెషల్ షోకు సర్కార్ అనుమతి



దర్శకుడు సిరుత్తై శివ – హీరో సూర్య కాంబినేషన్‌లో రూపొందిన 'కంగువా' చిత్రం ఈ నెల 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో అదనపు ఆట (స్పెషల్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రోజూ ప్రదర్శించే నాలుగు ఆటలతో పాటు అదనంగా మరో ఆట వేసేందుకు అంగీకారం తెలిపింది. అయితే, తొలి షో ఉదయం 9 గంటలకు, చివరి ఆట అర్ధరాత్రి 2 గంటల్లోపు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ సహా ఏకంగా పదికిపైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ షో ప్రదర్శనకు అనుమతివ్వాలంటూ నిర్మాణ సంస్థ చేసిన విజ్ఞప్తికి తమిళ నాడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక్క రోజు మాత్రమే అదనపు ఆట ప్రదర్శించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల ఏ సినిమాకు కూడా తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి ఇవ్వలేదు. ఒక థియేటర్‌లో బెనిఫిట్ షో జరిగిన యాక్సిడెంట్ తర్వాత, తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. పెద్ద హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి వారి సినిమాలకు కూడా అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతకు ముందు వచ్చిన విజయ్ 'ది గోట్' సినిమాకు మాత్రం ఉదయం 9 గంటల ఆటలకు అనుమతి ఇచ్చారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.